# పోటెత్తిన జనం.. గులాబీవనం



సంగారెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, అభ్యర్థి చింతా ప్రభాకర్



'రామక్క' పాటకు పాదం కలుపుతున్న గిరిజన మహిళలు



బీఆర్ఎస్ పథకాల ప్లకార్డులతో మహిళలు

## సంగారెడ్డిలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్



- సీఎం కేసీఆర్ సభకు పోటెత్తిన జనం
- వేలాదిమంది జనంతో కిక్కిరిసిన సభా ప్రాంగణం
- సభా ప్రాంగణాన్ని హెలిక్యాప్టర్‌తో చుట్టేసిన సీఎం కేసీఆర్
- కరతాల ధ్వనుల మధ్య సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ సోమవారం సంగారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సంగారెడ్డి పట్టణంతోపాటు అన్ని మండలాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. సభలో కళాకారులు పాడిన పాటలు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజల్లో ఉత్తేజం నింపాయి. సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్‌తో సభా ప్రాంగణాన్ని చుట్టేయగా.. బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు జై తెలంగాణ, జై బీఆర్ఎస్ అంటూ నినాదాలతో సభ మార్మోగింది. సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్ సరిగ్గా 4:52 గంటలకు ల్యాండ్ అయ్యింది. అక్కడి నుంచి సభా ప్రాంగణానికి 4:58 గంటలకు చేరుకొని, 5.07 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభించి 5.50 గంటలకు ముగించారు.

*– సంగారెడ్డి, న్యూస్ నెట్‌వర్క్, నవంబర్ 27*



భారీగా హాజరైన జనంలో ఓ భాగం



సంగారెడ్డి సభకు తరలివస్తున్న జనం



సంగారెడ్డి ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన జనం